# ప్రశ్నలు – జవాబులు

**(1). ప్రశ్న :** "యావె గ్రంధము - యెషయా 34:16" ను “బైబిల్ లేక వేదము లేక వేద పుస్తకము” అన వచ్చా?

**జవాబు :** అనరాదు, తెలియక సాతాను ప్రేరేపణతో అనేకులు (2 కొరింథీ. 2:11; 1 తిమోతి 4:1-2) "యావె గ్రంధము" ను "బైబిల్ లేక వేదము లేక వేద పుస్తకము” అంటున్నారు (2 కొరింథీ. 11:13-15). "యావె గ్రంధము" ను “యెహోవ గ్రంథం" అనుట గొప్ప తప్పుడు తర్జుమా. ఒక సాతాను సేవకుడు "వేద పుస్తకమా" అని పాట వ్రాసాడు, మరొక సాతాను సేవకుడు "బైబిల్ స్కూల్” ని “వేద పాఠశాల" అని పేరు పెట్టాడు (2 కొరింథీ. 2:11; 2 కొరింథీ. 11:13-15; తిమోతి 4:1-2; మార్కు 7:20-23; యూదా 10). "యావె గ్రంధము" లో ఇంద్ర ధనుస్సు (ప్రకటన 4:3; 10:1), కృష్ణ (ప.గీ. 5:11), అమావాస్య (కొలొస్స. 2:16), ఈత చెట్లు (ని.కా. 15:27), ఎర్ర సముద్రము (ని.కా. 15:4), పౌలు (అపో.కా. 13:9) మొ.వి తప్పుడు తర్జుమాలు. ***మా గురి: నేర్చుకొంటాం!***

**(2). ప్రశ్న :** దానియేలు 9:27ను చదువు వాడు గ్రహించు గాక అంటే ఏమిటి (మత్తయి 24:15; లూకా 21:20)?

**జవాబు :** నాశనకరమైన హేయవస్తువు అనగా "మెస్సియా విరోధి (క్రీస్తు విరోధి)" పరిశుద్ధ స్థలమందు కూర్చొండినప్పుడు (2 థెస్సలో. 2:1-8) ఇశ్రాయేలీయులు చూచి (ప్రకటన 13:12-17), దానియేలు 9:27; 12:7 అను ప్రవచనమును చదివి గ్రహించి కొండలకు అనగా దేవుని సేవకుల యొద్దకు పారిపోతారు అంతేగాని ఉన్నది ఉన్నట్లుగా కొండలకు పారిపోరు (ఎఫెసీ. 4:20-21 = మత్తయి 24:16; లూకా 8:17). అలాగే అన్యులలోనుండి రక్షించబడిన వారు కూడా టి.వి లలో చూచి అప్పుడు దానియేలు 9:27; 12:7 అను ప్రవచనమును చదివి గ్రహించి కొండలకు అనగా దేవుని సేవకుల యొద్దకు పారిపోతారు అంతేగాని ఉన్నది ఉన్నట్లుగా కొండలకు పారిపోరు (యోహాను 3:12). దానినే "చదువు వాడు గ్రహించు గాక" అంటారు.

**(3). ప్రశ్న** నాశనకరమైన హేయవస్తువు అంటే ఏమిటి (మత్తయి 24:15 = దానియేలు 9:27, 12:11)?

**జవాబు:** నాశనకరమైన హేయవస్తువు అంటే "మెస్సియా విరోధి" అంటే అబద్ధ ప్రవక్త అని అర్థము (ప్రకటన 13:11-18, 20-21; మత్తయి 24:15 = 2 థెస్సలో. 2:3-8). ప్రకటన 13:11-17 లోని "క్రూరమృగము" ను “అమెరికా” అనుకొనుట అవివేకము, చదవండి దానియేలు 2:40-45 = ప్రకటన 13;1-10; 17:11-18. మునుపున్న మృగమే చివరినున్న మృగమని లేఖనములో ఉన్నది (ప్రకటన 13:1-10, 14-18). కావున "క్రూర మృగము" అంటే క్రూరమైన వ్యక్తి అని గ్రహించాలి. మృగమంటే రాజ్యమును, క్రూరమైన వ్యక్తిని చూచించుచున్నది (1 కొరింథీ. 15:32; కీర్తనలు 49:12; 73:22). గొర్రెపిల్ల వంటి రెండు కొమ్ములలో ఒక కొమ్ము సాతానుకు చెందే ఆరాధనను (ప్రకటన 13:12), రెండవ కొమ్ము రాజకియ పార్టీని అనగా మృగ పాలనను బలపరచుటను చూచించు చున్నధి (ప్రకటన 13:13-18). కావున మరియొక క్రూర మృగము = అబద్ధ ప్రవక్త = క్రీస్తు విరోధి (ప్రకటన 19:20 = ప్రకటన13:11 = 2 థెస్సలో. 2:1-8). తప్పుడు వ్యాఖ్యానములను ఈసారి పరిశీలించండి!

**(4). ప్రశ్న :** యూదయలో ఉన్నవారు అంటే ఎవరు (మత్తయి 24:16; మార్కు 13:14; లూకా 21:21)?

**జవాబు:** యూదయలో ఉన్నవారు అంటే అపొస్తలులు, ప్రవక్తలు వేసిన పునాదిపై కట్టబడిన సమజము అని అర్థము (ఎఫెసీ. 2:20; 1 కొరింథీ. 3:11; గలతీ. 1:6-10; 1 థెస్సలో. 2:13-14). ఇంకా స్పష్టముగా చెప్పాలంటే "మెస్సియా" వారు వచ్చే నాటికి (సుమారు AD/CE 2136 నాటికి) ఆయా భాషలు మాట్లాడు వారిలో జగత్తు పునాదికి ముందు ఎవరైతే ఏర్పర్చబడి ఉన్నారో (ఎఫెసీ. 1:1-12) వారు యూదయలో ఉన్నవారని అర్థము. చదవండి మత్తయి 13:11; 1 కొరింథీ. 4:1-2; 14:6, 20; ప్రకటన 3:10; 7:9-14. అన్యులలోనుండి రక్షించబడిన వారంతా యూదయ లోని సంఘాలను పోలి నడిచారని వ్రాయబడినది (1 థెస్సలో. 2:14). అపొస్తలుల, ప్రవక్తల పునాది మీద మీరు కట్టబడినారో లేదో చూచుకొండి లేకుంటే మీరు పిలువబడినవారే (మత్తయి 22:14). కనీసం మారుమనస్సు పొందారనుటకు ఋజువుగా క్రిస్టియన్ సర్టిఫికెట్ MRO నుండి పొందారా?

**(5). ప్రశ్న :** కొండలకు పారిపోవలెను అంటే ఏమిటి (మత్తయి 24:16; మార్కు 13:14; లూకా 21:21)?

**జవాబు :** కొండ అంటే "యావె" వారు ప్రత్యక్షమగుటకు ఏర్పరచుకొనిన స్థలము అని అర్ధము (ని.కా. 3:1, 12; ద్వి.కా. 31:24-27; నెహెమ్యా 9:13; ని.కా. 3:1, 12; 19:11, 20; 15:17; జెకర్యా 8:3 = కీర్తనలు 36:6; మీకా 4:1-2; సం.కా. 11:17; 24-29; ద్వి.కా. 29:1, 9; ని.కా. 34:28; గలతీ. 4:21-31) = నెహెమ్యా 9:13). అక్కడకు "యావె" వారు దిగివచ్చి అచ్చటనుండి 10 ఆజ్ఞలను ప్రకటించారు, 10 ఆజ్ఞలను "పెండ్లి నిబంధన" అంటారు (హోషేయా 2:2; యిర్మియా 3:20; యెహేజ్కేలు 16:8, 60; ని.కా. 20:21-24; 34:27). కొండలు అంటే మందిరాలు లేక అభిషేకము పొందిన సేవకులని కూడా అర్ధము (యెహేజ్కేలు 34:6-14, 25-31; ఆమోసు 9:13; మీకా 4:1; 6:1-5; ఆమోసు 9:11-13; 1 యోహాను 2:20, 27). అరణ్యములో మార్గముండదు కనుక "యావె" వారు తన చిత్తము చొప్పున నడిపిస్తూ ఒక పర్వతము (కొండ) యొద్దకు నడిపించారు, అచ్చటనుండి ఆజ్ఞలు తెలియజేసారు (ని.కా. 19:1-3). పర్వతములు ఆకారములో పెద్దవి. ఐతే కొండలు, గుట్టలు ఆకారంలో చిన్నవి. కనుక "పర్వతము" -"యావె" వారికి సాదృశ్యముగా ఉండగా "కొండలు, గుట్టలు" - "యావె" వారి సేవకులకు సాదృశ్యముగా ఉన్నవి (ప.గీ. 2:8; మీకా 4:1-2)."మెస్సియా" వారు వచ్చే సమయమునకు ముందు అనగా AD/CE 2129 నుండి AD/CE 2132 వరకు మోషే వారి ఆత్మతో, ఏలీయా వారి ఆత్మతో బోధించే వారుంటారు. వారే కొండలు లేక రెండు ఒలీవ చెట్లు (జెకర్యా 4:1-14). వారే ప్రపంచమంతా తిరిగి ధర్మ శాస్త్రాన్ని, అపొస్తలుల బోధను ప్రకటిస్తారు. మత్తయి 24:14 = అపో.కా. 26:23; ఎఫెసీ. 2:20 లోని సేవ అదే. కొండలకు అంటే సాధారణ కొండలు లేక పర్వతాలు అనుకోవద్దు కొండలు అంటే అభిషేకము పొందిన సేవకుల యొద్దకు పారిపోవాలని అర్ధము (యెహేజ్కేలు 34:6-14, 25-31; మీకా 4:1; 6:1-2; ఆమోసు 9:13).

**(6). ప్రశ్న :** మిద్దె అంటే ఏమిటి (మత్తయి 24:17; మార్కు 13:15)?

**జవాబు :** "మిద్దె" అంటే దేవుని రాజ్యమునకు సిద్ధపడి కనిపెట్టేవారు అని అర్ధం (1 సమూయేలు 9:25; అపో.కా. 10:9). కనుక మిద్దె మీద నుండి ఇంటి లోని వస్త్రములను తీసుకొనుటకు దిగకూడదంటే - ఇంటిని (మత్తయి 23:38) విడచి అనగా స్వనీతిని, సొంత సంఘాల ఆత్మీయ జీవితం విడచి (ని.కా. 13:3; గలతీ. 4:24; 1 యోహాను 4:1-6; 2 తిమోతి 2:14-26; 1 తిమోతి 4:1-2; మత్తయి 12:43-45; కొలొస్స. 2:8; రోమా 9:30-33; 10:1-3), పొలమును విడచి అనగా లోక కోరికలను విడచి (మత్తయి 13:38 = యాకోబు 4:4; 1 యోహాను 2:15-17; 5:19), ఏర్పరచబడిన వారితో పాటు మేడ గది అనే ప్రత్యేక పరిశుద్ధ జీవితం పూర్తి చేసుకొని (అపో.కా. 1:13-14; 10:9; లూకా 22:7-13), మరల సొంత ఇంటి జీవితాన్ని అనగా స్వనీతిని, సొంత ఆత్మీయ జీవితాన్ని జీవించుటకు ప్రయత్నించరాదని అర్ధము (మత్తయి 24:17). అర్ధమైనదా? మీరు కొండల యొద్ద నేర్చుకొంటున్నారా అనగా యోహాను లాంటివారి యొద్ద నేర్చుకొంటున్నారా (యోహాను 5:35-47; అపో.కా. 26:5; 17:10-12)? మీకు మేడ గది అనుభవం ఉందా? అంటే ఇంటిని విడచి అనగా స్వనీతి అనే సొంత ఆత్మీయ జీవితాన్ని విడచి లోక ఆశలను విడచి, ప్రత్యేక ఆత్మీయ జీవిత అనుభవం ఉందా? దేవుని ప్రణాళికలోని జీవిత అనుభవం ఉందా (1 సమూయేలు 9:25-26; ఎఫెసీ. 1:1-13 = లూకా 22:7-13 = అపో.కా. 1:12-14)? మీకు మిద్దె మీద జీవిత అనుభవం ఉందా (అపో.కా. 2:1-4; 10:9-22)? లేకుంటే మీరు పిలువబడినవారే (మత్తయి 22:14).

**(7). ప్రశ్న :** ఇల్లు అంటే ఏమిటి (మత్తయి 24:17; మార్కు 13:15)?

**జవాబు :** "ఇల్లు" అంటే సొంత ఆత్మీయ జీవితం అనగా స్వనీతి జీవితం (మత్తయి 23:38; హెబ్రీ. 3:1-7; ఎఫెసీ. 2:19). ఇంటిలో నీతి అనే వస్త్రాలు ఉన్నాయి (మార్కు 13:16; యెషయా 4:1; రోమా 9:30-33; 10:1-3; జెకర్యా 8:23; మత్తయి 24:18; లూకా 15:22 = ప్రకటన 19:6-8; 6:11; 7:13-14; మత్తయి 12:43-45; తీతు 1:11).

**(8). ప్రశ్న :** పొలము లో ఉండువారు వస్త్రముకై ఇంటికి రాకూడదు అంటే ఏమిటి (మత్తయి 24:18)?

**జవాబు :** పొలము అంటే "లోకము (మత్తయి 13:38) అనగా శరీరాశ, నేత్రశ, జీవపు డంబాలు గల

ప్రజలని అర్థము (1 యోహాను 2:15-17). ఇలాంటివారు ఇంటిలోని వస్త్రము కై అనగా నీతికోసం (యెషయా 61:10) అప్పుడు ఆరాటపడడం ఉపయోగం లేదని అర్థము (ప్రకటన 2:21-23).

**(9). ప్రశ్న :** మధ్య నుండి వెలుపలికి పోవలెను అంటే ఏమిటి (లూకా 21:21)?

**జవాబు :** మధ్య నున్న వారంటే "యెరూషలేములో ఉన్నవారు" వెలుపలికి పోవలెను అంటే పొలములోనికి అనగా లోకములోనికి పోవలెనని అర్థము ఏలయనగా అప్పుడు ఏమి ప్రయోజనము లేదు పైగా సమయం లేదు చదవండి లూకా 21:25-26; మార్కు 13:19; మత్తయి 24:19-29; ప్రకటన 6:9, 15-17; 7:14; 8:11; 9:1-11; 17-21; 16:4-9; 20:4. వీరికిచ్చిన సమయమును వీరు ఉపయోగించుకోలేదు (ప్రకటన 2:21-23). అందుకే వీరంతా 666 ముద్ర వేయించుకొంటారు, వేయించుకొనపోతే ఆహారం, నీరు వీరికి దొరకదు (ప్రకటన 13:16-17).

**(10). ప్రశ్న :** పల్లెటూరు లోనివారు దానిలో ప్రవేశించరాదు అంటే ఏమిటి (లూకా 21:21)?

**జవాబు :** పల్లెటూరు లోనివారంటే పొలములోని వారని అర్థము మత్తయి 24:18 ని మార్కు 13:16 ని లూకా 21:21తో పోల్చండి. పల్లెటూరు లోని వారు దానిలో ప్రవేశించరాదు అంటే ఇంటిలో అని గ్రహించాలి అనగా ఆత్మీయ వస్త్రాలకై రాకూడని అర్థము ఏలయనగా అప్పుడు సమయం లేదు. పైగా 666 ముద్ర వేయించుకొనని వారు శిక్షించబడతారు. చదవండి ప్రకటన 6:9, 15-17; 7:14; 8:11; 9:1-11; 17-21; 16:4-9; 20:4. వీరికిచ్చిన సమయమును వీరు ఉపయోగించుకోలేదు (ప్రకటన 2:21-23). అందుకే వీరంతా ఆసమయంలో 666 ముద్ర వేయించుకొంటారు, వేయించుకొనపోతే ఆహారం, నీరు వీరికి ఇవ్వరు (ప్రకటన 13:16-17).

**(11).** మహా వేశ్య, వేశ్య, యెజెబెలు ఎవరు (లూకా 15:30; ప్రకటన 2:20-23; 17:1-18)?

**జవాబు :** మొదటిగా "రోమన్ క్యాథలిక్ సంఘమును - మహావేశ్య సంఘమని" నిర్ధారించాలి, తప్పదు. ఆపై రోమన్ క్యాథలిక్ పిల్లలైన లూథరన్, బైబిల్ మిషన్, జి.డి.ఎం, సి.ఎస్.ఐ మొదలగు వాటిని "యెజెబెలు సంఘములని" నిర్ధారించాలి. ఇప్పుడు 96% యెజెబెలు సంఘాలున్నాయి. "యెజెబెలు" అనునది ఆత్మీయ జారత్వము జరించే సంఘాలకు (ని.కా. 34:12-16 = యెహెజ్కేలు 16:15-63; 23;1-49), విగ్రహాలకు చెందిన వాటిని తినే సంఘాలకు, అన్యుల చారాలు పాటించే సంఘాలకు గుర్తుగా ఉన్నది. ఉదాహరణకు: (1). "యావె" వారు "యాషువ" గ జన్మించి "మెస్సియా" గ బోధించితే (1 తిమోతి 3:16) అది నమ్మక "యెహోవ దేవునికి - క్రీస్తు వారు కుమారుడని" నమ్మే సంఘాలన్నీ "యెజెబెలు" సంఘాలని అనగా జారత్వము జరిగించిన సంఘాలని గ్రహించండి ఏలయనగా "యెజెబెలు" సంఘాలకు "పరిశుద్ధాత్మ" లేదు. కనుక లేఖనాలను తప్పుగ అర్థం చేసుకొని దేవుని ఆజ్ఞలను కొన్ని పాటిస్తూ అన్య దేవుళ్ళ ఆచారాలలో నడుస్తూ, నచ్చిన బోధలలో నడుస్తూ, కలిపి చెరిపిన బోధలను పాటిస్తూ "మెస్సియా" ను ఆరాధిస్తున్నారు (హోషేయా 2:1-13; యెషయా 4:1). 7 సంఘ కాలాల లోను 7 యెజెబెలు సంఘాలు లేక 7 వేశ్య సంఘాలుంటాయి. చదవండి యెషయా 4:1; హోషేయా 2:1-23; 3:1-5; 4:1-19; యిర్మియా 3:1-14; 23:13-14; యెహెజ్కేలు 16:15-63; ప్రకటన 2:14-20; 9:21; 14:8; 17:2; 18:1-4; 19:1-2. గనుక "యెహోవ" వారు "యేసు" వారు కాదని నమ్మే సంఘాలన్నీ ఆత్మీయ జారత్వము చేస్తున్నాయని గ్రహించండి. (2). అన్యులు పాటించే అచారాలన్నీ ఈనాడు క్రైస్తవులు పాటిస్తున్నారు. ఉదాహరణకు: దేవుని గ్రంథం లో లేని జనవరి - 1 క్రొత్త సంవత్సరం, లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, శీతాకాలం లో యేసు క్రీస్తు వారు పుట్టారని మోసగిస్తున్నారు (లే.కా. 18:1-5; కొలొస్స. 2:8. 20-22; గలతీ. 4:8-11 మొ.వి.). అన్యుల ఆచారాలు అనగా కట్నాలు, ఆడపడుచు కట్నాలు, పెళ్ళికి తాళి, చుట్లు, బొట్లు, బొందులు, టాటూ, సారి, చలిమిడి, బుగ్గ చుక్క, పట్టీలు, గాజులు, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరీకం, చిన్నపిల్లకు తల వెంట్రుకలు కత్తిరించుట, అన్న ప్రాసన, సిగ్గు బిళ్ళ మొ.వి. పాటిస్తున్నారు. వీరంతా మహా వేశ్య పిల్లలని గుర్తించాలి. పస్కా మొదలగు పండుగలను పాటించిననూ తప్పుడు

తారీఖులందు పాటిస్తున్నారు (సం.కా. 9:13; లే.కా. 23:29; గలతీ. 5:9; 1 కొరింతి. 5:6), దేవుడు, ప్రభువు, ఆమెన్ అను పదాలను తీసివేసారు - ఎలోహిం, అదోనై, హల్లెలూయా అని కలిపారు (ద్వి.కా. 4:1-4; 12:32 = ప్రకటన 22:18-19). ఈవిధముగా కలిపి చెరిపి బోధించే (2 కొరింథీ. 2:17; 4:1-2) సంఘాలన్నీ బుద్ధిలేని కన్యక సంఘాలని గుర్తించాలి (గలతి. 1:6-10; 2 కొరింథీ. 4:1-4). చదవండి యోహాను 8:37-47; ప్రకటన 2:9; 3:9 = లూకా 15:30; ప్రకటన 2:20-23; 17:1-18). అందుకే ఈ సంఘాలు ఏనాడో దేవునిచే ఆత్మీయముగ చంపబడ్డాయి (ప్రకటన 2:20-23). అందుకే ఈ సంఘాలలోని వారు సత్యాన్ని అంగీకరించరు (2 తిమోతి 3:1-9). ఇలాంటి సంఘాలలో మీరుంటే నిశ్చయముగా నశించిపోతారు, జాగ్రత్త (ప్రకటన 18:1-4)!

**(12). ప్రశ్న :** ప్రకటన 12:1-2 లోని స్త్రీ ఎవరు? (ప్రకటన 12:1,4-6,13)?

**జవాబు :** "ఆ స్త్రీ - వధువు సంఘము" నకు సాదృశ్యముగా ఉన్నది చదవండి ప.గీ 8:5, 1:8, 5:6, 6:13 = 2 కొరింథీ. 11:1-4; ఎఫెసీ. 5:25-27. అనగా జగత్తు పునాదికి ముందుగ 12 గోత్రములనుండి ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులు మరియు ఆయా భాషలు మాట్లాడు అన్యుల నుండి ఏర్పరచబడిన వారే "ఆ స్త్రీ లేక వధువైయున్నది" (2 కొరింథీ. 11:1-2; యిర్మీయా 31:31-33; ఎఫెసీ. 1:1-13). అన్యులు 12 గోత్రాలకు అనగా నిత్యముండే నక్షత్రాలకు అంటుకట్టబడినారు (రోమా 11:13-23). అన్యులు అంటు కట్టబడినందున 12 నక్షత్రాలలో ఉన్నారు. కనపడే స్త్రీ ఒక్కటే అంటే సంఘము ఒక్కటే నని ఋజువైనది (2 కొరింథీ. 11:1-2; ఎఫెసీ. 5:25-27; ప్రకటన 19:6-7). మీరు ఏర్పర్చబడిన ఇశ్రాయేలీయుల వలే నడచుచున్నారా (గలతీ. 2:14)? లేకుంటే మీరు మోస పోయినట్లే, సాతానుకు వలన చెరపట్టబడినట్లే (ప్రసంగి 7:26; 2 తిమోతి 2:24-26; 3:6-9).

**(13). ప్రశ్న :** ఆ స్త్రీ ధరించిన - సూర్యుడు ఎవరు (ప్రకటన 12:1-2)?

**జవాబు:** సూర్యుడు అంటే "యావె" వారు లేక "మెస్సియా" వారు (కీర్తనలు 84:11; మీకా 4:1-2). సూర్యుని ధరించుట అంటే "యావె" వారిని మాత్రమే దేవునిగా కలిగి యున్నదని అర్థము (యోహాను 8:24).

**(14). ప్రశ్న :** "పాదముల క్రింద చంద్రుడు" అంటే ఏమిటి (ప్రకటన 12:1)?

**జవాబు:** ఆ "స్త్రీ పాదముల క్రింద ఉన్న చంద్రుడు" యావె కేలండర్" ను చూచించుచున్నది (ఎఫెసీ. 6:15; ని.కా. 12:11; కీర్తనలు 119:105; ప.గీ. 7:1). "వధువు"49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ("యావె కేలండర్" = లే.కా. 25:8-9) ప్రకారం "యావె" పండుగలను పాటిస్తూ (1 కొరింథీ. 5:6-8) నడచుచున్నది. "చంద్రుడు" చంద్ర దశలను, ఋతువులను చూచించు చున్నది (లే.కా. 23:1-4; కీర్తనలు 104:19; ఆ.కా. 1:13-19). మీరు 19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం పస్కా మిగిలిన పండుగలను పాటిస్తే దారి తప్పినట్లేనని గ్రహించండి (సామెతలు 5:23; 2 పేతురు 2:15; 1 పేతురు 2;25; యెషయా 53:6; యిర్మీయా 50:6-7; యెహేజ్కేలు 34:1-31). పాదములు ఆజ్ఞలలో నడచుటకు సాదృశ్యము కాదా (3 యోహాను 4; గలతీ. 5:25 మొ.వి.)?

**(15). ప్రశ్న :** మహా ఘట సర్పము అంటే ఎవరు? తోక అంటే ఎవరు? నక్షత్రాలంటే ఎవరు (ప్రకటన 12:1-4)?

**జవాబు:** "ఆది సర్పము అనినా మహా ఘటసర్పము అనినా సాతాను" అనినా ఒక్కటే (ఆ.కా. 3:1, 13 = ప్రకటన 20:1-2; 21:1-17). మరియు "మహా ఘటసర్పము" అంటే సుమారు AD/CE 2132 నుండి 2136 వరకు ఏలుటకు రానున్న రోమా సామ్రాజ్యము లేక యూరోపియన్ సామ్రాజ్యము ను చూచించుచున్నది (దానియేలు 2:40-45; ప్రకటన 13;1-18). తోక అంటే సాతాను సేవకులని అర్థము (యెషయా 9:14-15 = 2 కొరింథీ. 11:13-15;1 తిమోతి 4:1-2; 1 యోహాను 4:1-6). నక్షత్రాలంటే దేవుని ప్రజలని అర్థము. వీరిలో ఏర్పరచబడిన వారున్నారు, పిలువబడినవారున్నారు (మత్తయి 22:14), అందులో సాతాను సేవకులనే తోక (యెషయా 9:14-16; యిర్మీయా 23:32) ద్వారా లాగివేయబడినవారు పిలువబడినవారు మాత్రమే. సాతాను సేవకులకు దేవుని ఆత్మ ఉన్నది ఐనను వీరు బిలాము లాంటి వారు (సం.కా. 22:9, 24:2 = మత్తయి 22:14, 24:24). వీరితో జాగ్రత్త!

**(16). ప్రశ్న :** "ఆ శిశువు" ఎవరు (ప్రకటన 12:4-5)?

**జవాబు:** ఆ "ఆ శిశువు - యాషువ మెస్సియా వారు" - ప్రకటన 12:5.

**(17). ప్రశ్న :** "ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను" అంటే ఏమిటి (ప్రకటన 12:6)?

**జవాబు :** ఆ స్త్రీ అనగా "వధువు సంఘము" (ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులు మరియు అన్యులు - ఎఫెసీ. 1:1-12) - అరణ్యమునకు అనగా "అరణ్య మార్గము" నకు పారిపోయింది అంటే దేవుడు ఏర్పర్చిన ఒక నూతన మార్గమునకు పారిపోయిందని గ్రహించాలి. దానినే అపొస్తలులు, ప్రవక్తలు వేసిన పునాది అంటారు (ని.కా. 13:17-18). గమనిక: వధువు "అరణ్య మార్గమున" తన ప్రియుని మీద అనుకొని తన ప్రియుని వెదకుచు అనగా లేఖనాలను పరిశీలించుచూ (మత్తయి 6:31-33; 5:1-12; అపో.కా. 17:10-12; 1 థెస్సలో. 5:21), ప్రియుని వెదకుచూ పోవుచున్నది చదవండి పరమగీతములు 8:5. మీరు వధువు సంఘమా లేక వేశ్య సంఘమా?

**(18). ప్రశ్న :** "అరణ్య మార్గము" అంటే ఏమిటి (పరమగీతములు 8:5)?

**జవాబు:** ఒక నూతనమైన ఇరుకు మార్గము ద్వారా నిత్యజీవము నకు నడిపించుటను "అరణ్య మార్గము" అంటారు (ని.కా. 13:17-18; ద్వి.కా. 32:10; మత్తయి 7:13-14). సీయోను అనగా వధువు - ఇరుకు మార్గమందు నడచి నిత్యజీవాన్ని పొందాలని హెచ్చరించబడినది (అపో.కా. 14:22; హెబ్రీ. 11:34-40; ప్రకటన 7:14, 12:11,13,17; 13:9-10). దీనినిబట్టి "యావె" వారు మనుష్యులు నడిచే మత మార్గములో నడిపించరు (యెషయా 1:11-16 = మత్తయి 13:13-15; 15:1-9). మనుస్యుల బోధలంటె విశాల మార్గమని (మత్తయి 7:13-14), "యావె" వారి బోధలంటే ఇరుకు మార్గమని (మత్తయి 7:13-14; లూకా 13:23,24) గ్రహించండి.

**(19). ప్రశ్న :** 1260 దినములు పోషించాలని దేవుడు సిద్ధపరచిన స్థలము అంటే ఏమిటే (ప్రకటన 12:6)?

**జవాబు:** AD/CE 2129 నుండి AD/CE 2132 వరకు "ఆ స్త్రీ ని అనగా వధువు సంఘాన్ని పోషించే స్థలమే – అరణ్యము (ప.గీ.8:5 = అరణ్య మార్గము అనగా అపొస్తలులు, ప్రవక్తలు వేసిన మార్గము)", చదవండి ప్రకటన 11:3-10. ఈ 1260 దినములలో అనగా 42 నెలలలో మోషే వారి ఆత్మతో, ఏలీయా వారి ఆత్మతో భోధించెదరు. దీనినే ఘట సర్పము ముఖము చూడకుండా ఉండే కాల మంటారు (ప్రకటన 12;14). రెండు ఒలీవ చెట్లు పరిచర్య కూడా ఇదే (జెకర్యా 4:1-14; అపో.కా. 26:23 = 1 కొరింథీ. 3:11). మోషే వారిది ధర్మ శాస్త్ర పరిచర్య (రోమా 3:31 = ద్వి.కా. 31:24-26; అపో.కా. 26:23), ఏలీయా వారిది ధర్మశాస్త్రమును పునరుద్ధరించే పరిచర్య (1 రాజులు 18:30). 42 నెలలను కాలము, కాలములు, అర్ధ కాలము అని కుడా అంటారు (ప్రకటన 12:3, 14).

**(20). ప్రశ్న :** రెండు గొప్ప పక్షి రాజు రెక్కలు ఏమిటి (ప్రకటన 12:14)?

**జవాబు:** పక్షి రాజు రెండు రెక్కలు "సురక్షితానికి" గుర్తు (రూతు 2:12) ఏలయనగా ఈ 1260 దినాలలో ఏ సమస్య లేకుండా వధువు సంఘము రాబోవు 666 ముద్ర కాలములో అనగా 1260 దినాలలో వచ్చే ఘోరమైన శ్రమలను ఎదుర్కొనుటకు సిద్ధపడుతుంది (ప్రకటన 12:17 = ప్రకటన 11:1-2; 7:13-14; 9:1-11, 16-21; 20:4-6). చదవండి మత్తయి 24:19-31; లూకా 21:10-28 మొ.వి. "సంఘము" 666 ముద్ర కాలములో మధ్యాకాశంలో విందులో ఉంటుందనే బోధ సాతాను బోదని గ్రహించండి!

**(21). ప్రశ్న :** ఆమె సంతానము వారిలో శేషించిన వారెవరు (ప్రకటన 12:17)?

**జవాబు:** ఆమె యొక్క సంతానంలో శేషించిన వారితో అనగా కొద్దిమందితో (రోమా 9:27-33) యుద్ధము చేయుటకు సముద్రము యొద్ధ (ప్రకటన 17:15) అనగా ప్రజలకు దగ్గరలోనే నిలిచింది (ప్రకటన 12:17). ఏలయనగా మొదటి 1260 దినములలో (AD/CE 2129 - 2132) సాతాను ఏమిచేయలేదు. రానున్న 1260 దినముల (CE 2132 – AD 2136) కొరకు సముద్ర తీరమున నిలిచింది. 1260 దినములలోని 42 నెలలను

"ప్రవచన నెలలంటారు". ప్రవచన నెలలు ప్రవచన కేలండర్ ద్వారా వస్తాయి. ప్రవచన కేలండర్ ద్వారా చంద్ర దశలు, ఋతువులు సంభవించవు. కావున ప్రవచన కేలండర్ వేరు లూనీ సోలార్ కేలండర్ వేరు (లే.కా. 25:8-9). "ఏయే కేలండర్ అంటే ఏమిటో" అర్ధం కాక అవివేకులు హనోక్ కేలండర్ ను పాటిస్తున్నారు, లూనార్ సబ్బాత్ కేలండర్ పాటిస్తున్నారు, విజిబుల్ క్రెసెంట్ కేలండర్ (29.5 దినములు) పాటిస్తున్నారు.

**(22). ప్రశ్న** : 7 రొట్టెలు, కొన్ని చిన్న చేపలు అంటే ఏమిటి (మత్తయి 15;32-39)?

**జవాబు:** 7 రొట్టెలు 7 సంఘ కాలాలలోని వాక్యానికి (యోహాను 6:33, 51-56) సాదృశ్యముగా ఉన్నవి. 7 సంఘ కాలాలు 7 పులియని రొట్టెల పండుగ దినములకు సాదృశ్యముగా ఉన్నవి (ని.కా. 12:17-18 = ప్రకటన 2, 3 అధ్యయాలు). 7 గంపలు అపొస్తలుల బోధకు రక్షించబడిన వారిని చూచించుచున్నవి (1 థెస్సలో. 3:8-10; కొలొస్స. 4:12; 2 కొరింథీ. 3:1-9). కొన్ని చిన్న చేపలు అనేవి కూడా దేవుని వాక్యాన్నే చూచిస్తున్నాయి. చేపలు నీటిలో (వాక్యములో - ఎఫెసీ. 6:25-27) ఎదిగి పెద్దవైనట్లే కొన్ని ఆజ్ఞలు పాతనిభందన నీళ్లలో నుండి (పాతనిభందన వాక్యాలలో నుండి) క్రొత్తనిభందన నీళ్ళలోకి (క్రొత్త నిభందన వాక్యాలలోకి) వచ్చే సరికి పెద్దవి గా కన్పిస్తాయి. ఉదాహరణకు: (1). పాతనిభందనలోని ధర్మశాస్త్రం ప్రకారం బంగారు ఆభరణాలు ముక్కుకు, చెవులకు ధరించరాదు కానీ మెడలో, నడుముకు ధరించవచ్చును (యిర్మియా 2:32; ని.కా. 21:1-6; ద్వి.కా. 15:12-18). అయితే క్రొత్తనిభందన ప్రకారం ఏ విధమైన బంగారం, వెండి, ప్లాస్టిక్ మొదలగు ఆభరణాలు ధరించరాదు (1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6). కావున చివరికి ఆభరణాలు ధరించకూడదు అనే ఆజ్ఞ - స్త్రీలకు "ఉరి త్రాడుగా మిగిలిపోయింది" చదవండి 1 యోహాను 2:7-17; 3:1-4; యాకోబు 4:4-5. అంతేకాదు గలతీ. 5:19-21 ప్రకారం అనేకులు దేవుని రాజ్యంలో ప్రవేశించలేరు. దేవుని రూపానికి చిల్లులు పెట్టువారిని (తలిదండ్రులను), పిల్లలు పెద్దవారైన తర్వాత అచిల్లులలో ఆభరణాలు ధరించే వారిని (పిల్లలను) దేవుని రాజ్యమునకు జగత్తు పునాదికి ముందు "యావె" వారు తన నిత్య రాజ్యమునకు ఏర్పర్చుకొనవలచిన గత్యంతరం ఏముంది (2 తిమోతి 2:13)? "ఆభరణాలు - అనే చేప" ఎలా మారిందో లేక ఎలా ఎదిగిందో చూసారా? (2). పాతనిభందన ప్రకారం "అన్యులు సున్నతి పొందాలి", క్రొత్తనిభందన ప్రకారం "అన్యులు సున్నతి పొందరాదు" (1 కొరింథీ. 7:18-20; గలతీ. 5:1-11; 6:11-16; కొలొస్స. 2:8-15; రోమా 2:23-29). "సున్నతి - అనే చేప" ఎలా మారిందో లేక ఎలా ఎదిగిందో చూసారా? (3). లే.కా. 19:27 లోని వాక్యము అనగా "గెడ్డం, మీసాలను గొరకరాదు అనే చేప ఆడంగితనముగా" ఎలా ఎదిగిందో చూసారా (1 కొరింథీ. 6:9-11)? గెడ్డం, మీసాలను గొరిగించుకొనుటను ఆడంగి తన మంటారు. మీకు దేవుని ఆత్మ ఉంటె వాక్యం అర్ధమగుతుంది లేకుంటే అర్ధం కాదు (రోమా 8:9-30). చిన్న చేపలు అనేవి - దేవుని వాక్యమనే ఆహారాన్ని చూచిస్తున్నాయి.

**(23). ప్రశ్న** : యోబు 41:1-34 లోని "మకరము" అంటే ఏమిటి?

**జవాబు:** మకరము అంటే సబ్మెరైన్ అని అర్ధము ఆ లక్షణాలు Submarine కే ఉన్నాయి. దీని ఆత్మీయ అర్ధం మీకు తెలియకపోతే మరెవ్వరికీ తెలియదని అనుకోవద్దు - 2 పేతురు 2:12; 1 కొరింథీ. 14:26-40.

**(24). ప్రశ్న** : "పెండ్లి వస్త్రాలు" అంటే ఏమిటి (మత్తయి 22:12)?

**జవాబు:** "పెండ్లి వస్త్రాలు" అంటే 10 ఆజ్ఞలు (యెహేజ్కేలు 16:8 = ని.కా. 34:27-28). ఇవి యూదుల ఆచారం ప్రకారం ప్రధానమైనప్పుడు ఇవ్వబడతాయి. అప్పుడే కొన్ని మిగిలిన వస్త్రాలు (ఆజ్ఞలు) ఇవ్వబడతాయి (మిగిలిన వస్త్రాలు = ఆయా ధర్మ విధులు, నిభందనలు, చట్టములు, కట్టడలు మొ.వి - ద్వి.కా. 31:24-25) అని అర్ధం. పెళ్లి వరకు ఆ వస్త్రాలు ధరించాలి. పెళ్లి అయ్యాక మిగిలిన వస్త్రాలు పెళ్లి కొడుకు కొంటాడు. కనుక వస్త్రాలు, ప్రశస్త వస్త్రాలు అనేవి నీతిక్రియలను చూచించుచున్నవి (జెకర్యా 3:1-4; లూకా 15:22; ప్రకటన 19:6-8). యూదుని చెంగు పట్టుకొని అంటే ఏర్పరచబడిన యూదుల నీతిని పట్టుకొని దేవుని రాజ్యమునకు యూదులతో పాటు వెళ్ళుచున్నారని తెలియుచున్నది (జెకర్యా 8:20-23; ద్వి.కా. 6:25).

**(25). ప్రశ్న :** గోధుమలు అంటే ఎవరు (మత్తయి 13:1-43)?

**జవాబు :** గోధుమలు అంటే ఏర్పర్చబడినవారు (మత్తయి 22:14) అనగా నీతి కోసము, పరిశుద్ధత కోసము వెదకేవారు (మత్తయి 6:31-33; 5:1-12; లే.కా. 10:10; 20:1-9, 25; అపో.కా. 10:34-36; 1 పేతురు 1:14-16; ఎఫెసీ. 1:1-6; 5:25-27; రోమా 12:1-2). గోధుమలను విత్తేది దేవుని సేవకులని గ్రహించండి (గలతీ. 1:1-10).

**(26). ప్రశ్న :** చెరపట్టబడిన ప్రజలెవరు (2 తిమోతి 3:1-9)?

**జవాబు :** (1). దేవుడు, ప్రభువు, ఆమేన్ అను మాటలను తీసివేసి, ఎలోహిం, అదోనై, హల్లెలూయా అను మాటలను కలిపినవారు సాతానుచే చెరపట్టబడినవారు (ద్వి.కా. 4:1-2; 12:32; గలతీ. 1:6-10; ప్రకటన 22:18-19). (2). 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం లెక్కించక గ్రీకుల 19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ప్రకారం, 29.5 దినములు = 1 చంద్ర మాసము అను తప్పుడు లెక్కల ప్రకారం, తప్పుడు క్యాలెండర్ల ప్రకారం "యావె" వారి పండుగలను తప్పుడు తారీఖులందు చేయువారు సాతానుచే చెరపట్టబడినవారు (కొలొస్స. 2:8; 1 కొరింథీ. 5:6-8). (3). "యావె" వారి రూపానికి అనగా చెవులకు, ముక్కుకు చిల్లులు పెట్టి అందులో ఆభరణాలు ధరించేవారు సాతానుచే చెరపట్టబడినవారు (కొలొస్స. 2:8; 2 తిమోతి 2:24-26; 3:1-9). (4). స్వనీతిగలవారు, మారుమనస్సు లేనివారు, క్రిస్టియన్ సర్టిఫికెట్ పొందని వారు సాతానుచే చెరపట్టబడినవారు (కొలొస్స. 2:8; లూకా 4:18; ప్రకటన 13:10). (5). శుక్రవారం - శిలువవేయబడిన దినమని, ఆదివారము - పునరుద్ధానదినమని, జనవరి - క్రొత్త సంవత్సరమని, లెంట్ - శ్రమదినాలని, ఈస్టర్ - పునరుద్ధాన దినమని, శీతాకాలంలో - యేసు వారు పుట్టారని, బర్త్ డే, మ్యారేజ్ డే, సంవత్సరీకం, సమర్తి, శ్రీమంతం, తాళి, చుట్లు, బొట్లు, పట్టీలు మొదలగు అన్యుల ఆచారాలు పాటించువారు తియ్యని బోధలను నమ్మి (2 తిమోతి 4:1-5) మోసపోయినవారు సాతానుచే చెరపట్టబడినవారు (కొలొస్స. 2:8; 2 తిమోతి 3:1-9; 2:24-26; లూకా 4:18; ప్రకటన 13:10), మొ.వి.

**(27). ప్రశ్న :** వ్యర్థమైన సేవ అంటే ఏమిటి (1 తిమోతి 6:3-10)?

**జవాబు :** వ్యర్థమైన సేవంటే 1 తిమోతి 6:3-8 లో వ్రాయబడినట్లు "భిన్నమైన బోధను బోధించుటను" వ్యర్థమైన సేవ" అంటారు. మీరు వ్యర్థమైన సేవ చేసే వారి సంఘంలో ఉన్నారా (1 కొరింథీ. 15:12-18)? మీకు బోధించేవారు కుల, మత, దేవుళ్ళ, దేవతల పేర్లను గెజెట్ లో మార్చుకొన్నారా? అన్యుల ఆచారాలను పాటిస్తున్నారా? అంటుకట్టబడినారా, మలం తినే కోళ్లను, పారం కోళ్లను తింటున్నారా? జాగ్రత్త!

**(28). ప్రశ్న :** "మెస్సియా" వారు ఏ రోజున, ఎప్పుడు జన్మించారు, 70 వారాల ప్రవచనం ఏమిటి?

**జవాబు :** "మెస్సియా" వారు బుధవారం రాత్రి 9 గంటలకు 10 నవంబర్ 1 BC/BCE నాడు జన్మించారు. సైంటిఫిక్ ఋజువులకై www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో 794 వ పేజీ లో చూడండి. 70 వారాల ప్రవచనం గురించి www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో 709 పేజీ నుండి 801 పేజీ వరకు చూడండి. చదవండి ద్వి.కా. 17:12; మత్తయి 2:33-39; 22:14, 25:1-13; లూకా 10:16; 19:27, 43; 8:17; యోహాను 4:22; 5:38-47; 10:34-35,12:42; ప్రకటన 2:17; హెబ్రీ. 9:8; 1 కొరింథీ. 2:7-15; 14:6, 24-33; ఫిలిప్పి. 3:12-17; యోహాను 7:17). ఎన్ని ఋజువులిచ్చినా ఏమి ప్రయోజనం (ఆ.కా. 6:3; యోహాను 8:37-59)?

**(29). ప్రశ్న :** "మెస్సియా" వారు ఏ రోజున, ఎప్పుడు సేవ ప్రారంభించారు - 1 కొరింథీ. 4:1; 11:16; 14:26?

**జవాబు :** "మెస్సియా" వారు బుధవారం పగలు 16 నవంబర్ AD/CE 29 నాడు జూబిలీ లో అనగా 49వ యామ్ కిప్పూర్ లో సేవ ప్రారంభించారు (లూకా 4:17-21). ఋజువులకై (1 థెస్సలో. 5:21; 2 కొరింథీ. 13:5; రోమా 12:2) www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో 800 వ పేజీ లో చూడండి (యోహాను 18:37-38).

**(30). ప్రశ్న :** "మెస్సియా" వారు ఏ రోజున, ఎప్పుడు శిలువ వేయబడినారు (లూకా 8:17-18; పిలిప్పీ. 3:12-16)?

**జవాబు :** "మెస్సియా" వారు బుధవారం నాడు 13 మే AD/CE 33 నాడు 9 AM కు శిలువ బడినారు. సైంటిఫిక్ ఋజువులకై www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో 800 వ పేజీ లో చూడండి

**(31). ప్రశ్న :** "మెస్సియా" వారు ఏ రోజున, ఎప్పుడు పునరుద్ధానుడైనారు - 1 కొరింథీ. 4:1; 11:16; 14:26?

**జవాబు :** "మెస్సియా" వారు బుధవారం నాడు అనగా పస్కా పండుగలో శిలువ వేయబడినారు (లూకా 22:1-20), గురువారం నుండి శనివారం వరకు సైనికులు సమాధిని కాపలా కాసారు (మత్తయి 27:62-66; 28:1-15), శుక్రవారం నాడు కొన్నారు (లూకా 23:56 = మార్కు 16:1), శనివారం నాడు తీరికగా ఉన్నారు (లూకా 23:56), శనివారం 6 PM తర్వాత అనగా ఆదివారం నాడు సమాధి యొద్దకు వెళ్ళారు (మత్తయి 28:1). కావున "మెస్సియా" వారు శని వారం నాడు 16 మే AD/CE 33 సుమారు 5 PM కు ముందు పునరుద్ధానుడైనారు (అపో.కా. 3:15; 10:38-42). వివరాలు WWW.APOSTOLICFOUNDATION.COM లో చూడండి. సైంటిఫిక్ ఋజువులకై www.yhwhcalendar49.com లో Yahweh's Clock లో 800వ పేజీలో చూడండి. ***12 రకాలైన విశ్రాంతి దినము లున్నాయి***. ఋజువులకై Yahweh's Clock లో 800వ, 801వ పేజీలలో చూడండి. కావున విశ్రాంతి దినముకు పూర్వ దినమంటే "శుక్రవారం కాదు", పస్కా పండుగ (మార్కు 15:42 ను యోహాను 19:31తో పోల్చండి), "మెస్సియా" వారు పస్కా పండుగలో అనగా బుధవారం నాడు శిలువ వేయబడినారు (లే.కా. 23:1-2; 25:8-9).

**(32). ప్రశ్న :** "అంటు కట్టబడుట" అంటే ఏమిటి (రోమా 11:13-23)?

**జవాబు:** ఏర్పర్చబడిన అన్యులు ఏర్పర్చబడిన ఇశ్రాయేలీయుల వలే నడచుటను (గలతీ. 2;14; రోమా 11:13-23; జెకర్యా 8:23) "అంటుకట్టుట" అంటారు. ఒలీవ చెట్టు (యిర్మియా 11:16) అంటే ఇశ్రాయేలీయులని, అడవి ఒలీవ చెట్టు (రోమా 11:17) అంటే అన్యులని గ్రహించండి. అన్యులు ఇశ్రాయేలీయుల వలె నడవాలని గ్రహించండి (జెకర్యా 8:23 = గలతీ. 2:14). జగత్తు పునాదికి ముందు "యావె" వారు తన నిత్య రాజ్యమునకు కొందరిని ఎన్నుకొన్నారు (ఎఫెసీ. 1:1-13). మొదట 12 గోత్రాలనుండి (యిర్మియా 31:31-33; రోమా 2:1-29; 3:1), తర్వాత అన్యుల నుండి ఎన్నుకొన్నారు (మత్తయి 22:14; 25:1-13, 31-46; ప్రకటన 5:9-10).

**(33). ప్రశ్న :** "ఇశ్రాయేల్" అంటే ఏమిటి (1 కొరింథీ. 2:7-14)?

**జవాబు:** దేవునితోను, నరులతోను పోరాడి గెలిచినవారే ఇశ్రాయేలీయులు లేక దేవుని ఇశ్రాయేలీయులు (గలతీ. 6:15-16 = ప్రకటన 1:7,11, 17, 24-29; 3:5,12,21) అంటే దేవుని ఆజ్ఞలను గైకొనుకొనుట లో గెలిచిన వారు అని అర్ధము మరియు అన్యుల సంప్రదాయాలు పాటించరాదను వాటిలో గెలిచిన వారు అని అర్ధము. ఆనాడు ఇశ్రాయేలీయులు, అన్యులు ఆలా దేవుని తోను మనుష్యుల తోనూ పోరాడి గెలిచారు - వారే ఇశ్రాయేలీయులు (ఆ.కా. 32:28-30; గలతీ. 5:25; పిలిప్పీ. 3:1-3; 1 కొరింథీ. 7:17-19; 16:22; 1 యోహాను 2:3-11; 3:14-16, 24; 4:6,11, 21). "యాకోబు" అంటే యుక్తి గల జ్ఞానము గలవాడని (ఆ.కా. 25:26-34 = 27:36), దేవుని ఏర్పాటు లో ఉన్నవాడిని అర్ధము (రోమా 9:13). యాకోబు వారిని మోసగాడు అనుట శపించబడినవారి లక్షణమని గ్రహించండి (గలతీ. 1:6-10). అపొస్తలుల బోధ ప్రకారం (అపో.కా. 26:23; రోమా 3:31) ఏర్పరచబడిన అన్యులు దేవునితోను, నరులతోను పోరాడి గెలిచితే ఇశ్రాయేలీయులు అనబడతారు (గలతీ. 2:14; 6:15-16 = ప్రకటన 1:7, 11, 17, 24-29; 3:5,12,21) అనగా దేవుని ఆజ్ఞలను గైకొను అన్యులు - దేవునితో పోరాడి గెలిచినవారు మరియు తమ సంప్రదాయాలు పాటించనివారు - అన్యులతో పోరాడి గెలిచినవారు (ఆ.కా. 32:28-30; గలతీ. 5:25; పిలిప్పీ. 3:1-3; 1 కొరింథీ. 7:17-19; 16:22; 1 యోహాను 2:3-11; 3:14-16, 24; 4:6,11, 21). ఈ లాంటి అన్యులంతా ఇశ్రాయేలీయులనబడతారు. చదవండి యోహాను 3:10-21; 4:22; 5:35, 44; -47; 7:48-49;8:37; మత్తయి 9:13; 11:29; 17:9-13; 12:49-50; లూకా 7:29-30; 1 కొరింథీ. 14:31; 2 తిమోతి 3:14-15. చివరికి తేలిన విషయమేమిటంటే గలతీ. 2:14 ప్రకారం "ఇశ్రాయేలీయుల వలే నడచు అన్యులు ఇశ్రాయేలీయులులని

ఋజువైనది (రోమా 2:26-29; 11:13-23 = గలతీ. 2:14; 6:15-16). సున్నతి పొందిన ఆనాటి అన్యులు (అపో.కా. 15:14-21) ఇశ్రాయేలీయులో సమానమని గ్రహించండి (ని.కా. 12:48; సం.కా. 9:14).

**(34). ప్రశ్న** : ఈనాటి క్రైస్తవులంటే ఎవరు?

**జవాబు:** ఈనాటి క్రైస్తవులంటే మిశ్రిత జనము లాంటి వారని గ్రహించండి (ని.కా. 12:38; సం.కా. 11:4) ఏలయనగా క్రైస్తవులు ఇశ్రాయేలీయుల వలె సబ్బాత్ (మార్కు 2:27-28), పండుగలు (1 కొరింథీ. 5:6-8), నెల ప్రారంభ దినమును పాటించుట లేదు మరియు క్రైస్తవులు హేయమైన ఆహారమును తింటున్నారు (ఉదాహరణకు - యెషయా 66:17: నాటు కోడి గ్రుడ్లు, పారం కోడి గ్రుడ్లు, రొయ్యలు, సొర్రలు, పీతలు మొ.వి తింటున్నారు). సృష్టికర్త "యావె" వారు పవిత్రమని చెప్పిన వైన్, కల్లు కొంచెం త్రాగతారాదని దుర్బోధ చేస్తున్నారు (ద్వి.కా. 14:26 = 1 తిమోతి 5:23; మత్తయి 11:19). **గమనిక:** ఇశ్రాయేలీయులేమి, క్రైస్తవులేమి "యావె" వారిని పూర్ణ హృదయముతో వెంబడించకపోతే నిత్యజీవాని పొందలేరు (ద్వి.కా. 6:4-6 = సం.కా. 14:24; ని.కా. 32:33; యెహేజ్కేలు 14:1420). సత్యాన్ని నమ్మని ఇశ్రాయేలీయులకు, సత్యాన్ని నమ్మని క్రైస్తవులకు అసత్యాన్ని నమ్మునట్లు వారికి "యావె" వారు దురాత్మను పంపుచున్నారు (2 థెస్సలో. 2:9-12; 2 కొరింథీ. 4:3). అన్యులు సువార్త సత్యాన్ని నమ్మ నందున సాతాను అన్యులకు గ్రుడ్డితనము కలుగజేసినాడు (2 కొరింథీ. 4:3-4; రోమా 1:18-32; 2:1-16; ఎఫెసీ. 4:17-19; హెబ్రీ. 10:29-31). అందుకే అవివేకము వలనైతేనేమి, దురాత్మలవలనైతేనేమి లక్షల మంది యూదులు, కోట్ల మంది క్రైస్తవులు, కోట్ల మంది అన్యులు "శపించబడినారు - మత్తయి 25:41; 1 కొరింథీ. 16:22; గలతీ. 1:6-10; యిర్మీయా 11:1-5; యోహాను 3:18-21". కనుక క్రైస్తవులు అను మాట అభ్యంతర బండ అని గ్రహించండి (1 పేతురు 2:8). కనుక క్రైస్తవులు అను మాట అభ్యంతర బండ అని గ్రహించండి (1 పేతురు 2:8). మీరు ఎన్ని అభ్యంతర బండల వలన ఆత్మీయంగా ముక్కలయ్యారో లేక బ్రతికి యున్నారో చూచుకొండి (లూకా 20:18).

**(35). ప్రశ్న** : "యెరూషలేము" అంటే ఏమిటి (మీకా 4:1-2)?

**జవాబు:** "యెరూషలేము" అంటే "మహా రాజైన యావె" లేక మెస్సియా" వారి పట్టణము అని అర్థము (మత్తయి 5:35 = ప్రకటన 19:11-16). "సీయోను" అంటే వధువు - యోవేలు 3:17-21; యెషయా 28:16; 64:10.

**(36). ప్రశ్న** : "సీయోను పర్వతం లేదా కొండ" అంటే ఏమిటి (గలతీ. 4:21-31 = హెబ్రీ. 12:22-24)?

**జవాబు:** సీయోను పర్వతం లేదా కొండ అంటే "యావె వారి నివాసస్థలం (పరలోక పట్టణము లేక నిత్య రాజ్యం) లేదా వధువు సంఘము" అని అర్థము (రోమా. 11:26-27; యోవేలు 3:16-21; ప్రకతన 21:9-16; హెబ్రీ. 3:1-6, 12:18-26; ఎఫెసీ. 2:19; 1 కొరింథీ. 3:16). శారా పిల్లలు = అపొస్తలుల బోధను అనుసరిస్తున్న ఎంపిక చేయబడిన యూదులు మరియు అన్యజనులు అని అర్థము (గల. 4:21-31 = హెబ్రీ. 12:18-24; ఎఫె. 1:1-14; ప్రక. 21:9-21. సీయోను నుండి అంటే వధువు నుండి అనగా అపొస్తలుల సమాజం నుండి (మీకా 4:1-2 = అపో.కా. 14:27; 12 కొరింథీ. 2:12) అన్యులకు సువార్త AD 36 నుండి AD/CE 135 వరకు ప్రకటించబడెను, తర్వాత 135 నుండి 2136 వరకు సువార్త ప్రకటించ బడుచున్నది. కనుక సీయోనులో నుండి ధర్మ శాస్త్రము, యెరూషలేములో నుండి "యావె" వాక్కులు బయలు వెళ్ళును అను దానినిబట్టి ఏ మర్మమైన ఇజ్రాయెల్ దేశములోని రబ్బీల నుండి వస్తుందని బోధించుట సాతాను సేవకులు చేసే మోసాలని గ్రహించండి (మీకా 4:1-2). "సీయోను" అంటే వధువు సంఘం అని గ్రహించాలి. యెరూషలేము అంటే "మహా రాజైన యావె" లేక మెస్సియా" వారి పట్టణము అని గ్రహించాలి. వధువు AD 36 నుండి నేటివరకు సమస్త దేశాలలోను ఉన్నది. కావున వాక్య మర్మము ఏదేశమునుండైనా రావచ్చును (1 కొరింథీ. 14:26-33; పిలిప్పీ. 3:12-16; రోమా 2:26-29).

**(37). ప్రశ్న** : "సీనాయి పర్వతము లేదా కొండ" అంటే ఏమిటి (గలతీ. 4:21-31)?

**జవాబు:** "సీనాయి పర్వతము" అంటే అసత్యానికి దాసులైన ప్రజలని లేక సాతాను సంఘాలని అర్థము. ఏవి కొట్టివేయబడినవో గ్రహించని వారని అర్థము (2 కొరింథీ. 3:14-18), అంతేకాదు "మెస్సియా వారు - యావె వారిగ బోధించారని" నమ్మని వారు (యోహాను 8:24), అపొస్తలుల బోధను పాటించని వారు (లూకా 10:16; గలతీ. 1:6-10; 4:21-31), అపొస్తలులును, అపొస్తలుల బోధను వెంబడించేవారిని హింసించేవారని అర్థము.

**(38). ప్రశ్న :** గ్రుడ్డివారికి - గ్రుడ్డివారు దారి చూపుట అంటే ఏమిటి (2 కొరింథీ. 4:3-4; మత్తయి 15:12-14)?

**జవాబు:** (1). "మెస్సియా వారిని - యావె వారని నమ్మక పోవుట గ్రుడ్డి తనము" (యోహాను 8:24; 1 తిమోతి 3:15). (2). అపొస్తలుల బోధను నమ్మక పోవుట - గ్రుడ్డి తనము (2 కొరింథీ. 4:3-4; 1 గలతీ. 1:6-10). (3). విశ్రాంతి దినమును, పండుగలను (మార్కు 2:27-28; కొలొస్స. 2:16), నెల ప్రారంభ దినములను (గలతీ. 2:14) - ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులవలె పాటించక పోవుట గ్రుడ్డితనము (2 కొరింథీ. 4:3-4; గలతీ. 2:14). (4). ప్రార్థించి అన్ని తినవచ్చని నమ్ముట (ఉదాహరణ: నాటు కోళ్లు, పారం కోళ్లు, పంది, రొయ్యలు, పీతలు, సొరలు, మొ.వి) - గ్రుడ్డితనము (2 కొరింథీ. 4:3-4; 1 తిమోతి 4:1-5; 2 పేతురు 3:15-17). (5). కొంచెము వైన్ త్రాగరాదని (1 తిమోతి 5:23), కొంచెము కల్లు త్రాగరాదని నమ్ముట - గ్రుడ్డితనము (2 కొరింథీ. 4:3-4; మత్తయి 15:13-14). (6). ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులకు అంటుకట్టబడుట అంటే ఏమిటో తెలియకపోవుట - గ్రుడ్డితనము (2 కొరింథీ. 4:3-4). (7). గుంట అంటే నరకమను అగాధము అని గ్రహించకపోవుట - గ్రుడ్డితనము (ప్రకటన 20:1-3). (8). తప్పుడు తారీఖులలో - యావె వారి పండుగలను చేయుట గ్రుడ్డితనము (1 థెస్సలొ. 5:21; అపో.కా. 17:10-12). ఇంకా చాలా ఉన్నాయి. మీరు గ్రుడ్డివారా కాదా?

**(39). ప్రశ్న :** గురుగులు అంటే ఎవరు (మత్తయి 13:1-43)?

**జవాబు :** గురుగులు అంటే అనుకూలమైన బోధల ద్వారా సాతాను పరిచర్యలో సాతాను సేవకుల ద్వారా నశించుటకు రక్షించబడినవారు అని అర్థము (మత్తయి 7:15-23; 13:1-43; మార్కు 9:38-41; ప.గీ. 1:7; 2 కొరింథీ. 11:4, 13-15; 1 తిమోతి 4:1-2; 2 తిమోతి 4:1-4). స్త్రీ సంఘాలు (యెషయా 4:1), వేశ్య సంఘాలు (లూకా 15:30), యెజెబెలు సంఘాలు, యెజెబెలు పిల్లలు వీరే (ప్రకటన 2:20-23). సాతాను ద్వారా చెరపట్టబడినవారు వీరే (2 తిమోతి 2:24-26). గురుగులను విత్తేది సాతాను సేవకులని గ్రహించండి (1 పేతురు 5:8).

**(40). ప్రశ్న :** ప్రత్యక్ష గుడారంలోని గేట్, ఇత్తడి బలిపీఠం, నీటితో నిండిన గంగాళము, డోర్, సన్నిధి రొట్టెల బల్ల, దీప వృక్షం, సువర్ణ దూప వేదిక, తెర, మందసము, చిగురించిన అహరోను కర్ర, మన్నా గల పాత్ర గురించి [WWW.APOSTOLICFOUNDATION.COM](http://WWW.APOSTOLICFOUNDATION.COM) లో APOSTOLIC FOUNDATION లో చూడండి.

**(41). ప్రశ్న :** స్త్రీలు మందిరంలో ముసుగు వేసుకొనాలా? స్త్రీలు మందిరంలో బోధించవచ్చా?

**జవాబు :** తప్పక ముసుగు వేసుకొనాలి చదవండి 1 కొరింథీ.11:1-16. "స్త్రీలు మందిరంలో ముసుగు వేసుకొనవసరం లేదు" అనే బోధలు సాతానువి చదవండి 1 తిమోతి 4:1-2; 2 కొరింథీ.11:4, 13-15. స్త్రీలు మందిరంలో బోధించరాదు చదవండి 1 తిమోతి 2:9-12. “మెస్సియా శిష్యులలో స్త్రీ బోధకు లున్నారా (మత్తయి 9:13; 11:29; మార్కు 13:28)? యాజకులలో స్త్రీ యాజకులున్నారా - మత్తయి 9:13? స్త్రీలు ముసుగు వేసుకొనాలని, బోధించరాదని వ్రాయబడినా అర్ధం కాకపోతే - మీకు దేవుని ఆత్మ లేదని తెలియుట లేదా?

**(42). ప్రశ్న :** "ధర్మ శాస్త్రం" వలన నీతిమంతులు కారంటే ఏమిటి (గలతీ. 2:15-21; 3:11; 5:4; యాకోబు 2:10; రోమా 3:19-31)? గమనిక: పౌలు వారి వ్రాతలు ఉరిత్రాళ్లని గ్రహించండి - 2 పేతురు 3:15-17!

**జవాబు:** బలులు అర్పించుట ద్వారా నీతిమంతులు కారని (హెబ్రీ. 9:8--28) "సున్నతి" ద్వారా నీతిమంతులు కారని (అపో.కా. 15:1) "మెస్సియా" వారి రక్తం ద్వారానే పాప క్షమాపణని, రక్షణని వాక్య భావం (రోమా 5:9-10; హెబ్రీ. 2:17; 1 పేతురు 1:19; 1 యోహాను 1:7). అలాకాకుండా "మెస్సియా" వారు విశ్రాంతి

దినమును కొట్టివేసారని (మార్కు 2:27-28; లూకా 10:25-28), పండుగలను కొట్టివేసారని (1 కొరింథీ. 5:6-8), అన్నీ తినవచ్చని (1 తిమోతి 4:1-5; రోమా 14:14; అపో.కా. 10:9-48; 26:23; రోమా 3:31; గలతీ. 2:14), వైన్ త్రాగరాదని (1 తిమోతి 5:23; 2 తిమోతి 2:15), నెల ప్రారంభ దినమును పాటించరాదని (కొలొస్స. 2:16 = 1 తిమోతి 1:3-11) అనుకొంటే 2 పేతురు 3:15-17లో వ్రాయబడినది మీకోసమేనని తెలుసుకొండి (రోమా 10:1-3). మీలో ఉన్న "పరిశుద్ధాత్మ" ను దుఃఖపెట్టి నందున (ఎఫెసీ. 4:30; యోహాను 8:31-38) "పరిశుద్ధాత్మ" మీలో నుండి వెళ్ళిపోయినందున (1 సమూయేలు 16:14; న్యా.ప. 16:20 = ప్రకటన 2:5), సాతాను ఆత్మ మిమ్మును ప్రేరేపించి నందున (2 దిన.వృ. 18:20-23; 2 థెస్సలో. 2:9-12) సౌలు వారి వ్రాతలను (2 పేతురు 3:15-17) వక్రంగా త్రిప్పుకొని నశించుచుపోవుచున్నారేమో **స్వపరీక్ష చేసుకొండి** (1 కొరింథీ.11:31; 1 కొరింథీ. 9:21-27).

**(43). ప్రశ్న :** ఎఫెసీయులకు 2:14 = కొలొస్స. 2:11-15 ప్రకారం మధ్య గోడ, చేవ్రాత అంటే ఏమిటి?

**జవాబు:** అన్యులు మందిరములోనికి రాకూడదు అనేది మధ్య గోడ (ద్వి.కా. 23:3), అన్యులను పెండ్లి చేసుకొనరాదు అనేది మధ్య గోడ (ని.కా. 34:15-16), అన్యులతో భోజనము చేయరాదు అనేది మధ్య గోడ (అపో.కా. 10:28), అన్యునికి వడ్డీ కియ్యవచ్చును అనేది మధ్య గోడ (ద్వి.కా. 23:3) మొదలగున్నవి. ఈ అడ్డుగోడను "మెస్సయా" వారు పడగొట్టారు. "ఈ అడ్డుగోడను చేవ్రాత అని కూడా వ్రాయబడినది. కావున ఎఫెసీయులకు 2:14 = కొలొస్స. 2:11-15". చేవ్రాతను కొట్టివేసారే తప్ప మీరనుకొన్నట్లు "దేవుని వ్రేలు వ్రాతను అనగా 10 ఆజ్ఞలను కొట్టివేయలేదు". చదవండి రోమా 2:13-16; 7:7-14. పది ఆజ్ఞలను దేవుడు వ్రేలుతో వ్రాసారు (ని.కా. 31:18). "చేవ్రాతకు - వ్రేలువ్రాతకు" తేడా లేదా? చదవండి రోమా 2:13-16; 7:7-14; చదవండి 1 కొరింథీ. 14:22-25. దీనినిబట్టి మీరనుకొన్నట్లు విశ్రాంతి దినమను పాటించాలనే ఆజ్ఞను కొట్టివేయలేదు, పండుగలను పాటించాలనే ఆజ్ఞను కొట్టివేయలేదు, అపవిత్రమైనవి తినరాదను ఆజ్ఞను కొట్టివేయలేదు, కొంచెం వైన్ త్రాగవచ్చు అను ఆజ్ఞను కొట్టివేయలేదు, నెల ప్రారంభ దినమును పాటించాలనే ఆజ్ఞను కొట్టివేయలేదు. చదవండి 2 పేతురు 3:15-17. సౌలు (పౌలు అనుట సాతాను ప్రేరేపణ) వారి వ్రాతలు అభ్యంతర బండలు (రోమా 9:33 = యిర్మియా 6:21; 1 పేతురు 2:8) అవి తగిలితే ఆత్మీయంగా చనిపోతారు జాగ్రత్త సుమా - 2 థెస్సలో. 2:9-12. దేవుని వాక్యం ఆలంకారంగా (గలతీ. 4:24), ఉపమానంగా (మత్తయి 13:10-43), సామెతలుగా (యోహాను 16:25), మర్మముగా (1 కొరింథీ. 2:7-15), దృష్టాంతంగా (1 కొరింథీ. 10:11; 2 పేతురు 2:6), ఛాయగా (హెబ్రీ. 10:1) వ్రాయబడినదని మర్చిపోవద్దు. మోసపోవద్దు!

**(44). ప్రశ్న :** "మొదటి దానిని" కొట్టివేసెను అంటే దేనిని కొట్టివేసినట్లు (హెబ్రీ. 10:8-9)?

**జవాబు:** మొదటిది అంటే "పాత నిబంధన" (హెబ్రీ. 9:1) అంటే "మేకల, గొర్రెల, ఎడ్ల రక్తం - అని అర్థం (హెబ్రీ. 9:12 = ని.కా. 24:1-8). "మొదటి నిబంధన" అంటే "ఆదికాండము నుండి మలాకి వరకు" అని నమ్మితే ఆత్మీయముగా చనిపోయినట్లే (2 పేతురు 3:15-17; 1 పేతురు 2:8 = యిర్మియా 6:21; యెహెజ్కేల్ 3:20; రోమా 9:33; 10:1-3). "ఆదికాండము నుండి మలాకి వరకు" వ్రాయబడిన లేఖనాలను "మెస్సయా" వారు కొట్టివేయలేదు (యోహాను 10:34-35; మత్తయి 5:17-18; 11:13; అపో.కా. 26:23; ఎఫెసీ. 2:20). పరిసయ్యులకు సద్దూకయ్యులకు లేఖనాలను అర్థం చేసుకొనుటలో ఎంతో తేడా ఉంది (అపో.కా. 23:6-9). అలాగే ఈనాటి తప్పుడు బోధలకు - ఆనాటి అపొస్తలుల బోధలకు ఎంతో తేడా ఉంది (1 కొరింథీ. 15:12-19 = మత్తయి 7:20). "ఆదికాండము నుండి - మలాకి" వరకు దేవుడు కొట్టివేసాడని నమ్ముట అవివేకం కాదా (మార్కు 7:1-23)?

**(45). ప్రశ్న :** "ధర్మశాస్త్ర సంబంధులు వారసులైన యెడల - విశ్వాసము వ్యర్థమగును", వాగ్దానము నిరర్థకమగును అంటే ఏమిటి (రోమా 4:14)? గమనిక: సౌలు వారి వ్రాతలు ఉరిత్రాళ్లని గ్రహించండి!

